

తమిళనాడు రాష్ట్రం ఈరోడ్‌కు చెందిన శ్రీ ఎం.సౌమ్య అనే భక్తురాలు టీటీడీ శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు మంగళవారం రూ.కోటి విరాళంగా అందిస్తున్న దృశ్యం

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## వైభవంగా ఏడు గంగమ్మలకు సారె!

### ఇంటింటా పసుపు నీళ్ళు సమర్పణ



శ్రీకాళహస్తి, డిసెంబర్ 9 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరకు సంబంధించి మంగళవారం సారె బహూకరణ కార్యక్రమాలువైభవంగా నిర్వహించారు. ఆలయంలోని అలంకార మండపంలో గంగమ్మలకు అందించే సారెను సిద్ధం చేసారు. శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి దంపతులు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్, ఆయన సతీమణి కోలా విశాలాక్షి, చైర్మెన్ కొట్టె సాయిప్రసాద్ దంపతులు, ఇఒ డి.బాపిరెడ్డి హాజరు కాగా ఏర్పాట్లను ఆలయాధికారులు పర్యవేక్షించారు. ఆలయ ప్రధానార్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్స్ పూజలు నిర్వహించారు. ఆలయ పౌరోహితులు అర్థగిరి స్వామి వేద మంత్రాలు పఠిస్తుండగా శాస్త్రోక్తంగా సారె ఊరేగింపు ప్రారంభించారు. శివయ్య గోపురం నుంచి రాజగోపురం ద్వారా తేరువీధిలోకి ప్రవేశించింది. సారె తీసుకెళుతున్న అతిధుల కాళ్ళకు ఇంటింటా భక్తులు పసుపు నీళ్ళను సమర్పించారు. ముత్యాలమ్మగుడివీధిలోని ఏడు గంగమ్మలు నిల్చు స్థలంలో సారెను సమర్పించారు. అతిధులకు కాసరం రమేష్ సారధ్యంలో స్వాగతం పలికారు. డివైయస్‌పి నరసింహామూర్తి, సిఐ ప్రకాష్‌కుమార్, వారి సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. బోర్డుచైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్, సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, దండి రాఘవయ్య, పగడాల మురళి, కౌసల్య పాల్గొన్నారు. ఆలయాధికారులు ఇఒ డి.బాపిరెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్ తదితరులు పర్యవేక్షించారు.

# ఘోర ప్రమాదం

### రెండు కార్లు ఢీ : ముగ్గురు మృతి - ముగ్గురికి గాయాలు
### మృతుల్లో ఇద్దరు తిరుచానూరు అమ్మవారి ఆలయ పోటు కార్మికులు



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంతానం, శంకర్‌సుబ్రమణి, అరుణ్‌కుమార్

పుత్తూరు (నగరి), డిసెంబరు 9 ప్రభాతవార్త: నగరి మండలం వీకేఆర్ పురం సమీపం జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం జరిగింది. రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, ముగ్గురు తీవ్రగాయపడ్డారు. ఈ ప్రమాదంలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ పోటులో పనిచేసే సంతానం (39), శంకర్ సుబ్రమణి(50), చెన్నై మేడంబాకంకు చెందిన ప్రైవేటు ఉద్యోగి అరుణ్‌కుమార్(40) మృతి చెందారు. తమిళ్‌సెల్వి(36), మదన్(40), యశ్వంత్(11) అనే వారికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు... తిరుచానూరులో నివాసం ఉన్న సంతానం, శంకర్ సుబ్రమణి పద్మావతి అమ్మవారి ఆలయ పోటులో పనిచేస్తున్నారు. ప్రతి మంగళవారం తిరుత్తణికి వెళ్లి సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకుని వస్తుంటారు. ఇలా వారు తిరుత్తణికి కారులో బయలుదేరగా చెన్నైకి చెందిన అరుణ్‌కుమార్ కుటుంబ సభ్యులతో పాటు తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి కారులో బయలుదేరారు. ఈ రెండు కార్లు వీకేఆర్ పురం వద్ద ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నగరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులకు ఏరియా ఆస్పత్రిలో ప్రాథమిక వైద్య చికిత్స అందించి ఉన్నత వైద్యసేవల నిమిత్తం చెన్నై తాంబరంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఎస్పీ తుషార్‌డూడీ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

## కొట్టుకుపోతున్న వృద్ధురాలిని కాపాడబోయి మరొకరు మృతి

నారాయణవనం, డిసెంబర్ 9 ప్రభాతవార్త : మండలంలో తిరువట్యం వద్ద వున్న అరుణానదిలో నారాయణవనం మేజర్ పంచాయతీ చెందిన ఓ వృద్ధురాలు నదిలో కొట్టుకుపోతున్న విషయాన్ని గమనించిన మరో ముగ్గురు ఆమెను కాపాడడానికి ప్రయత్నించి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాలిలా వున్నాయి. తిరువట్యం దళితవాడలో మంగళవారం ఒకరు మృతి చెందారు. వారి దగ్గర బంధువులు అయిన నగరి మండలం గుండ్రాజకుప్పం దళితవాడకు చెందిన సుమారు 20మంది వరకు వచ్చారు. దాహనక్రియలు పూర్తయిన తర్వాత తిరుగు ప్రయాణంలో తిరువట్యం కాజ్‌వే వద్దకు చేరుకోగానే రజక కులానికి చెందిన చోడవరం అంకమ్మ(78) నదిలో కొట్టుకుపోవడాన్ని గమనించి కాపాడడానికి నదిలో దూకారు. కాపాడే సమయంలో ఊపిరాడక నగరి మండలం గుండ్రాజకుప్పం దళితవాడకు చెందిన గుణశేఖర్ అలియాస్ యాకోబు(38) మృతి చెందారు. బంధువల అందరి ముందు నదిలో ఊపిరాడక నదిలో మునిగిపోతున్న యాకోబును చూసి బోరున విలపించారు. వెంటనే స్థానికులు నదిలో దూకి ఇద్దరి మృతదేహాన్ని పోలీసుల సహకారంతో బయటలకు తీశారు. అనంతరం మృతదేహాలను పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి శవ పంచనామా కోసం తరలించారు. మృతి చెందిన యాకోబుకు భార్య, ఇద్దరు కుమార్తెలు వున్నారు. ప్రభుత్వపరంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.



మృతి చెందిన అంకమ్మ, గుణశేకర్ అలియాస్ యాకోబు

**ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సంతాపం :**
అరుణానదిలో ఈత రాక మృతి చెందిన ఇద్దరు మృతి చెందడం పట్ల సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్త పరిచారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవడానికి సహకరిస్తానన్నారు.

## యాత్రికులకు సౌలభ్యంగా
## షిర్డీ ఎక్స్‌ప్రెస్ వీక్లీ రైలు ప్రారంభం



తిరుపతి, డిసెంబర్ 9ప్రభాతవార్త: పుణ్యక్షేత్రం తిరుపతి నుండి మహారాష్ట్ర షిర్డీకి సాయినగర్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభమైంది. ఈ రైలును మంగళవారం ఉదయం తిరుపతి రైల్వేస్టేషన్‌లో రాష్ట్ర రోడ్లుభవనాలశాఖమంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, దక్షిణమధ్యరైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ, టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి, ఎంఎల్‌సి బల్లికల్యాణచక్రవర్తి, ఎంఎల్ఎ శ్రీనివాసులు, రాష్ట్రపచ్చదనం సుందరీకరణ ఛైర్‌పర్సన్ ఎం.సుగుణమ్మ, విజయవాడ ఆర్‌అండ్‌బి ఇఎన్‌సి ఎంవిఆర్ వివేకానందరెడ్డి, తిరుపతి రైల్వే మేనేజన్ సత్యనారాయణ, బిజెపి నేత గుండాలగోపీనాధరెడ్డి, కూటమి పార్టీలనేతలు కలసి జెండా ఊపి ప్రారంభించారు. తిరుపతి నుండి షిర్డీకి వెళ్ళే ప్రయాణీకులు, యాత్రికుల సౌలభ్యం కోసం ఈ రైలు నడపడం శుభపరిణామమన్నారు.

## ఆ మూడురోజులు సమన్వయంతో సేవలు

**-భక్తుల రద్దీపై నిబంధనల ప్రకారం డ్రోన్లు కంట్రోల్ కేంద్రంకు అనుసంధానం**
**-తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు**



తిరుమల, డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి: అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకదశి, ద్వాదశిపర్వదినాలతోబాటు జనవరి 1నూతన ఆంగ్ల సంవత్సరాన తిరుమలకు అశేషంగా భక్తులు తరలివచ్చే అవకాశం , ప్రముఖుల రాక ఉంటుందని సమన్వయంతో సేవలందించాలని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు సూచించారు. తిరుమల భక్తుల రద్దీ నియంత్రణ పర్యవేక్షణకు క్యూలైన్ ప్రాంతాల్లో నిబంధనల ప్రకారం డ్రోన్లను కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేసి టిటిడి, పోలీస్ బృందాలు సంయుక్తంగా పర్యవేక్షణ చేయాలన్నారు. తిరుమలలో భక్తుల రద్దీగా ఉండే ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన పర్యవేక్షణ సిబ్బంది, క్యూలైన్ నిర్వహణ బృందాలు, ట్రాఫిక్ నిర్వహణ బృందాలు తదితర అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రానున్న 30,31తేదీల్లో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల్లో భక్తుల రద్దీ నియంత్రణ, భద్రత, ట్రాఫిక్ పార్కింగ్ ప్రాంతాల ఏర్పాటుపై మంగళవారం సాయంత్రం అన్నమయ్య భవనంలో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ,టిటిడి సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, అదనపు ఎస్పీలు ఐ.రామకృష్ణ, రవిమనోహరచారి, కులశేఖర్, శ్రీనివాసులు ,డిఎస్పీలు జె.వెంకట నారాయణ(ఎస్‌బి), విజయశేఖర్, భక్తవత్సలం, ప్రసాద్, చంద్రశేఖర్, విఎస్ఓలు ఎన్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, సిఐలు, ఎస్ఐలతో ,రవాణావిభాగం అధికారులతో సమీక్షించారు. భద్రత పరంగా యాక్సెస్ కంట్రోల్ పాయింట్లు, బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు.



## పలమనేరులో పట్టురైతుల ధర్నా

పలమనేరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త: పలమనేరు సిరికల్చర్ కార్యాలయం ఎదుట మంగళవారం పట్టురైతులు ధర్నా చేశారు. అధికారులు, వ్యాపారులతో కుమ్మక్కై గిట్టుబాటు ధరలు కల్పించకుండా నిలువునా ముంచుతున్నారని ఆరోపిస్తూ కార్యాలయం ఎదుట భైఠాయించారు. రైతు నాయకులు మాట్లాడుతూ అష్టకష్టాలు పడి పంటల వేసి అమ్మకానికి తీసుకు వస్తే ధరలు పడిపోయాయని నమ్మించి అధికారులు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. కొందరు దూర ప్రాంతాలకు చెందిన వ్యాపారులు ఇళ్ళ వద్దకే వచ్చి కేజీ రూ. 700 నుండి రూ 750కి కొనుగోలు చేస్తామని చెపుతుండగా ఇక్కడ కార్యాయంలో రూ.600 నుండి రూ.650 మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. మదనపల్లె మార్కెట్లోనూ ధరలు రూ.750 కి తక్కువ లేకుండా అమ్మకాలు జరుగుతున్నాయని అలాగే కోలారు మార్కెట్లోనూ రూ.800 తక్కువ కాకుండా అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇక్కడ మాత్రం ఇదేమి అన్యాయమని నిలదీస్తే అధికారులు ఇచ్చేది అంతే మీకు దిక్కున చోట చెప్పుకోండని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. దీనిపై రైతులు మూకుమ్మడిగా ధర్నాకు దిగడంతో జాతీయ రహదారిలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న డిఎస్పీ దేగల ప్రభాకర్ సిబ్బందితో రైతులతో చర్చించారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

## సాయి నామంతో పులకించిన తిరుపతి



తిరుపతి, డిసెంబర్ 9ప్రభాతవార్త: తిరుపతికొంకావీధిలోని శ్రీషిర్డీసాయి బాబా ఆలయం 24వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం తిరుపతి నగరం సాయిబాబా నామస్మరణలతో పులకించింది. కొంకావీధి ఆలయం నుండి నగర పురవీధుల్లో సాయిబాబా చిత్రపటం ఊగిరేంచారు. భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ గౌరవఅధ్యక్షుడు మబ్బుదేవనారాయణరెడ్డి, సాయిబాబా భక్తులు కుడితి సుబ్రమణ్యం, గుండాల గోపీనాధరెడ్డి, సింగంశెట్టి సుబ్బరామయ్య భక్తులు పాల్గొని ఊరేగింపులా సాయిబాబ పాటలతో నృత్యాలు చేశారు. భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.

## కాణిపాకం ఆలయ ఛైర్మన్ మణినాయుడుకు ఘన సన్మానం



కాణిపాకం , డిసెంబర్ 9 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం నూతన ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మణినాయుడును ఐరాల మండల బిజెపీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. మండల బిజెపీ అధ్యక్షుడు సునీల కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంకు జిల్లా బిజెపీ అధ్యక్షుడు ఎస్.జగదీశ్వరనాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాణిపాకందేవస్థానంఛైర్మెన్‌కార్యాలయంలో మణినాయుడును గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కెవి.చంద్రమోహన్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పిసుజిత్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎం.కుమార్, జిల్లా కార్యదర్శి జయచంద్రారెడ్డి, పూతలపట్టు నియోజవర్గ ఇన్‌చార్జి భానుప్రకాష్, మండలనాయకులుఅశోక్, గుణశేఖర్, మోహన్‌రెడ్డి, భాస్కరనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి ఈఓ సింఘాల్‌తో తుడ ఛైర్మన్ దివాకర్‌రెడ్డి సమావేశం



తిరుపతి, డిసెంబర్ 9ప్రభాతవార్త: తిరుమలలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఏర్పాట్లుపై తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్‌ను కలిశారు. మంగళవారం ఉదయం టిటిడి పరిపాలన భవనంలో బోర్డు సభ్యుడు, తుడ ఛైర్మన్ దివాకర్‌రెడ్డి ఈఓను కలసి పలు అంశాలపై చర్చించారు.

## పొంచివున్న విద్యుత్ ప్రమాదం

**- చిగురవాడ గ్రామంలో చేతికి అందే ఎత్తులో కరెంట్ తీగలు**
**-ఎండిన చెట్టు కొమ్మలే విద్యుత్ స్తంభాలు**



తిరుపతిరూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త: విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ఎపిఎస్పీ డిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి ప్రతిసోమవారం డయల్ యువర్ ఎపిఎస్పీ డిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే.... ఎస్పీడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయానికి 2,3 కిలోమీటర్ల దూరంలో... యమపాశాలుగా వ్రేలాడుతున్న కరెంట్ తీగలను మాత్రం విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఎదైనా ప్రమాదం జరిగితే తప్ప విద్యుత్ అధికారులు స్పందించరు అనే నానుడికి నిదర్శనంగా విద్యుత్ తీగలు వ్రేలాడుతున్నాయి. తిరుపతిరూరల్ మండలం చిగురువాడ ఉత్తరపు కండ్రిగలో చేతికి అందే అంత ఎత్తులో విద్యుత్ తీగలు ఉన్నాయి. ఈ విద్యుత్ తీగలు మరీ కిందకు వంగకుండా ఎండిన చెట్టు కొమ్మలను అడ్డుగా పెట్టి ఉపశమనం పొందుతున్నారు. ఏ క్షణానైన విరుగుటకు ఎండిన కర్రలు కూడా సిద్దంగా ఉన్నాయి. మల్లంగుంట గ్రామానికి అనుకుని ఉన్న ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు కూడా శిథిలావస్తకు చేరుకుని ఉన్నాయి. ఎక్కడికక్కడ విద్యుత్ తీగలు వ్రేలాడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. విద్యుత్ తీగలు వ్రేలాడకుండా కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని పలుమార్లు స్థానికులు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

## గజదాడుల నిరోధానికి కొత్తగా ట్రెంచ్‌ల నిర్మాణం

**- కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలు !!**

**వార్త ప్రభావం**

కుప్పం, డిసెంబర్ 9 ప్రభాతవార్త : కౌండిన్య అభయారణ్యం పరిధిలో గజదాడుల నిరోధానికి ప్రభుత్వం చర్యలు చేపడు తోంది. అటవీ సరిహద్దు ప్రాంతాల్లో కొత్తగా ట్రెంచ్‌ల నిర్మాణంకు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 5న 'వార్త'లో గజదాడుల నిరోధానికి శాశ్వత పరిషా ్కరం లభించేనా? అనే కథనం వెలువడిన విషయం విదితమే. ఈ విషయంగా ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ స్పందించి ఏనుగుల సమస్యపై జిల్లా కలెక్టర్‌తో చర్చించారు. ఏనుగుల దాడుల నిరోధంకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. దీంతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఏనుగుల దాడుల నిరోధానికి ఇదివరకే పూడిపోయిన కందకాలు (ట్రెంచ్)ల స్థానంలో నూతన ట్రెంచ్‌ల నిర్మాణంకుగాను అటవీ అధికారులు, ఉపాధిహామీ అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు. ఉపాధి హామీ పథకంలో కొత్త ట్రెంచ్‌ల నిర్మాణాలుచేపట్టాలని ఆదేశించారు. కాగా 3మీటర్ల ఎత్తు, 1అడుగు వెడల్పు, 3మీటర్ల లోతులో ట్రెంచ్‌ల నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించారు. త్వరలోనే పనులను చేపట్టనున్నారు.

## పంచాయతీరాజ్ రోడ్లకు మహర్దశ .. రూ.142 కోట్లు మంజూరు

**- చిత్తూరు జిల్లాకు 75.93కోట్లు.. తిరుపతి జిల్లాకు 66.75కోట్లు !!**
**- 290 కి.మీ.ల మేర రహదారుల అభివృద్ధి !!**

కుప్పం, డిసెంబర్ 9 ప్రభాతవార్త

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని పంచాయతీరాజ్ రోడ్లకు మహర్దశ వచ్చింది. ప ంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి రెండు జిల్లాలకు కలిపి 142.68కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ జిఒ నెంబర్ 970మేర ఉత్తర్వులు జారీ చేశారు. ఈనిధులతో మరమ్మత్తులకు గురైన గ్రామీణప్రాంత రోడ్లను పునరుద్ధరి ంచనున్నారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలో గ్రామీణ రోడ్లు తీవ్రదుస్థితికి చేరుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ పవన్ కళ్యాణ్ గ్రామీణ రోడ్లకు నిధులు మంజూరు చేశారు. చిత్తూరు జిల్లాకు 75.93కోట్లు, తిరుపతి జిల్లాకు 66.75కోట్ల మేర నిధులు మంజూరయ్యాయి.

**మొత్తం 290కి.మీ.ల మేర నూతన రోడ్లు :**
చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మొత్తం 290కి.మీ.ల మేర నూతన రోడ్లను నిర్మించనున్నారు. చిత్తూరు జిల్లాలో 71 రోడ్లను 152.476 కి.మీ.ల మేర వేయనున్నారు. అలాగే తిరుపతి జిల్లాలో 46 రోడ్లను 137.248కి.మీ.ల మేర నూతనంగా రోడ్లు నిర్మించనున్నారు. మొత్తం 13 నియోజకవర్గాల్లో రోడ్ల నిర్మాణ పనులు జరుగుతాయి. చిత్తూరు జిల్లాలో గుడిపాల, వెదురుకుప్పం, ఎస్ఆర్ పురం, పెనుమూరు, కుప్పం, రామకుప్పం, శాంతిపురం, గుడుపల్లె, పెద్దపంజాణి, పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లి, రొంపిచెర్ల, పుంగనూరు, తవణంపల్లి, పూతలపట్టు, ఐరాల, బంగారుపాళెం మండలాల్లో 71 రోడ్లు నిర్మిస్తారు. అలాగే తిరుపతి జిల్లాలో ఎ ర్రావారిపాళెం, రొంపిచెర్ల, పాకాల, చంద్రగిరి, వాకాడు, కోట, గూడూరు, చిట్టమూరు, వడమాలపేట, పుత్తూరు, పిచ్చాటూరు, నాగలాపాళ్యం, కెవిబిపురం, బుచ్చినాయుడు కండ్రిగ, తొట్టంబేడు, ఏర్పేడు, శ్రీకాళహస్తి, రేణిగు ంట, తడ, సూళ్లూరుపేట, పెళ్లకూరు, ఓజిలి, దొరవారిసత్రం, వెంకటగిరి, డక్కిలి మండలాల్లో 46 నూతన రోడ్లను వేయనున్నారు.

## కుప్పం, కాణిపాకం జాతీయ రహదారులకు మహర్దశ

**- ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



చిత్తూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త: జిల్లాలో కుప్పం, కాణిపాకం రహదారులకు మహర్దశ పట్టనుంది. కుప్పం-హోసూరు-బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే, కాణిపాకం టెంపుల్ లింక్ రోడ్డు-ఎన్‌హెచ్140లకు సంబంధించి సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఎన్‌హెచ్ ఏఐ కనెక్టివిటీ అంశంను లిఖితపూర్వకంగా కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తే దీనికి స్పందించి భారత ప్రభుత్వం రహదారుల అనుసంధానానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పార్లమెంటు సమావేశాలకు హాజరైన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పందిస్తూ చిత్తూరు పార్లమెంటు అభివృద్ధికి ఎన్డీఎ సర్కార్ అందిస్తున్న సహకారం ఎనలేనిదని కొనియాడారు. దేశంలో జాతీయ రహదారులను మెరుగుపర చడం, అనుసంధానం చేయడం ద్వారా రవాణా సౌకర్యాలను, వివిధ ప్రాంతాల మధ్య కనెక్టివిటీని పెంచడం, వాణిజ్యం, పర్యాటక రంగంను ప్రోత్సహించడం, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగ పరచడానికి దోహదపడుతాయన్నారు. అలాగే ప్రాంతాల మధ్య వాణిజ్యం, పర్యాటకం, సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించడం ఎన్‌హెచ్ఏఐ కనెక్టివిటీ లక్ష్యమన్నారు. కాణిపాకం టెంపుల్ లింక్ రోడ్డు-ఎన్‌హెచ్140 స్పూర్ 0.75 కిమీ పొడవును పెంచడం వల్ల కాణిపాకం ఆలయానికి రాకపో కలు సాగించడానికి వివిధ రాష్ట్రాల నుండి వచ్చే యాత్రికులకు సౌలభ్యంగా వుంటుందన్నారు. ఈ పనులకు సంబంధించి టెండర్ కేటాయింపులు డిసెంబర్ 15న జరుగనుందని ఆయన వెల్లడించారు.

# ఔషధ నియంత్రణ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యసేవలు
- 1నుంచి పార్కింగ్ ఫీజు రద్దు
- ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్


చిత్తూరురూరల్, డిసెంబరు 9 ప్రభాతవార్త: చిత్తూరు ప్రధాన ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని, ఇటీవల వచ్చిన ఫిర్యాదులు, ప్రజాసంఘాల నుంచి వచ్చిన సలహాలను తీసుకొని మరింత సేవలు అందించే దిశగా రాష్ట్రప్రభుత్వం, అపోలో యాజమాన్యంతో చర్చిస్తున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వప్రధాన ఆసుపత్రి ఆవరణలో జిల్లా ఔషధ నియంత్రణ అధికారి కార్యాలయంను రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్ విధానంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, ఇతర ప్రజాప్రతినిధులతో కలసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రధాన ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలను అందుబాటులో తీసుకొచ్చామని, మరిన్ని సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే అసెంబ్లీ నియోజకవర్గపరిధిలో విలేజ్ క్లినిక్స్,



ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల ఆధునీకరణ, నూతన నిర్మాణాల కోసం ఇటీవల మంత్రిని కలసి రూ. 3.84కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా అధికారులు క్రమం తప్పకుండా మెడికల్ దుకాణాలను తనిఖీ చేసి ప్రజలకు నాణ్యమైన మందులు లభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు తరచు ఆసుపత్రిలో తనిఖీలు నిర్వహించి రోగుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.

**జనవరి 1నుంచి పార్కింగ్ ఫీజు రద్దు:** ప్రజల కోరిక మేరకు జనవరి 1 నుంచి ఆసుపత్రి ఆవరణలో పార్కింగ్ ఫీజును రద్దు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చి వెళ్లేందుకు ఒకే గేటు అందు బాటులో వుందని, త్వరలో మరో రెండు గేట్లను ఏర్పాటుచేస్తామని, అలాగే జిల్లా డ్రగ్ అసోసియేషన్‌కు స్థలం కేటాయించడానికి చర్యలు తీసుకొంటా మన్నారు. ఈ సందర్భంగా రోగులకు అందించే మధ్యాహ్న భోజ నాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఆర్ఎంవో డా.సంధ్యారాణి, డిసిహెచ్ డి.పద్మాంజలిదేవి, డ్రగ్ ఇన్స్పెక్టర్ కీర్తి, మెడికల్ సూపరింటెండెంట్ ఉషశ్రీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సురేష్, అరుణ, రమేష్, విజయకుమార్, సహాయ కమీషనరు ఎ.ప్రసాద్, ఎంహెచ్‌వో డా.లోకేష్, నాయకులు వెంకటేష్‌యాదవ్, కూటమి పార్టీల నాయకులు, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

## కడ పి.డిని కలసిన ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్



**కుప్పం,డిసెంబర్ 9 ప్రభాతవార్త** ఎపిఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమ్‌కుమార్ మంగళవారం కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్‌ను మర్యాదపూర్వకంగా కలి శారు. ఈసందర్భంగా కుప్పంలో ఏర్పాటవుతున్న వివిధ పరిశ్రమలు, లభించే ఉద్యోగాలు, ప్రజలకు అవ గాహన కల్పించే అంశాలపైచర్చించారు. కుప్పం మండలంలో ఇదివరకే ఉన్న ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రియల్ పార్కులో డ్రైన్లు, విదు ్యద్దీపాల ఏర్పాటు, పచ్చదనం, ఆర్చి నిర్మాణంతదితర అంశాలపై చర్చించారు.

## ఎపిఐఐసి డైరెక్టర్‌కు నేతలచే సన్మానం

**రామకుప్పం, డిసెంబర్ 9 ప్రభాతవార్త** రామకుప్పం మండల నేతలు ఎపిఐఐసి డైరెక్టర్‌గా నియమితులైన మల్లానూరు ప్రేమ్‌కుమార్‌ను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమం కుప్పం తెదేపాలో కార్యా లయంలో జరిగింది. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఆనందరెడ్డి, నేతలు చిన్నికృష్ణ, బాలరాజు, జయ రాంరెడ్డి, మురళీమోహన్, కుప్పం మున్సిపల్ అధ్య క్షుడు కాణిపాకం వెంకటేష్ పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం



**శాంతిపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త** సిఎం చంద్ర బాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం శివరాంపురం, చిన్నారిదొడ్డి గ్రామాల్లో పార్టీ సమన్వ య కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లో తీసుకెళ్లాలన్నారు. అంతకుముందు శివరాంపురంలో రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కారి ్మక బోర్డు సభ్యుడు విశ్వనాథనాయుడు, నేతలు చంద్ర, దాము, ఆనంద్‌రెడ్డి, రమేష్, శేఖర్, నాగరాజుపాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా 66వేల సంతకాలు

మాజీ ఎంఎల్ఏ బియ్యపుమధుసూధనరెడ్డి



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 9 ప్రభాతవార్త** రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణకు ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని, ఇందుకు నిదర్శనం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 66వేల సంతకాలు సేకరించామని మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు మన బిడ్డలు మెడికల్ విద్య కోసం చైనా, రష్యా వెళ్తున్నారని అక్కడ మన బిడ్డలకు భద్రత ఎంత అని ప్రశ్నించారు. అమరావతిలో కురిసిన వర్షాన్ని తొడటానికి కూటమి ప్రభుత్వం 2వేల కోట్లు వెచ్చిందని మన బిడ్డలకు ఉచిత విద్యకు రూ.5వేల కోట్లు వెచ్చిస్తే సరిపోతుందని, ఇది ప్రభుత్వానికి భారమా? అని మధుసూధనరెడ్డి ప్రశ్నించారు. ప్రతి పేదవాడు మెడిసిన్ చదవాలని తమ ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలకు శ్రీకారం చుడితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటు పెత్తందారులకు కట్టబెట్టడానికి ప్రయత్నించటం దారుణమన్నారు. దేవస్థానం మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ లక్షల కోట్లు అయితే మెడికల్ కళాశాలలు పూర్తి కావటానికి కావల్సింది కేవలం రూ.6వేల కోట్లు అని పాలకులే చెబుతున్నారన్నారు. 17మెడికల్ కళాశాలు పూర్తి అయితే వేలాది మంది నిరుపేద విద్యార్థులు డాక్టర్లు అవుతారన్నారు. సమావేశంలో వయ్యాల కృష్ణారెడ్డి, పఠాన్ ఫరీద్‌ఖాన్, షేక్ సిరాజ్‌బాషా, కోగిల సుబ్రమణ్యం, ఉత్తరాజి శరవణ్‌కుమార్, కంఠా ఉదయ్‌కుమార్ బుల్లెట్ జయశ్యాంరాయల్, సాగిరాబీ, సుమతి, హరినాయుడు, పులి రామచంద్రయ్య, చంద్ర, పసల కృష్ణయ్య, మునికృష్ణారెడ్డి, జులేషా, రవిబాబు, అస్లాం, నారాయణ, చెంగల్‌రాయులు, జివికె రెడ్డి, షరీఫ్ సాధిక్ మహాదేవ, సాయి, యుగంధర్, దినేష్, వాసు సురేష్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## వందరోజుల ప్రణాళికను ఖచ్చితంగా అమలు చేయాలి!



**తొట్టంబేడు,డిసెంబర్ 9 ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలలో నూరుశాతం ఫలితాల సాధనకు వంద రోజుల ప్రణాళికను ఖచ్చితంగా అమలు చేయాలని ఎంఎఒ డాక్టర్ చంద్రశేఖర్ నాయుడు పిలుపు నిచ్చారు. సమగ్ర శిక్ష తిరుపతి జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సారథ్యంలో మంగళవారం ఉదయం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన పదవ తరగతి పబ్లిక్‌పరీక్షల్లో వందరోజుల ప్రణాళిక కార్యక్రమం పాఠశాలలో అమలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకొని నూరు రోజుల ప్రణాళికను క్రమశిక్షణతో పాటిస్తే వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తారనటంలో ఎలాంటి సందేహం లేదన్నారు. కార్యక్రమాల్లో మండల విద్యాశాఖాధికారి బాలయ్య, సమగ్ర శిక్ష ఎపిఒ డాక్టర్ సుధాకర్, సిఆర్ఎంటి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన

**తొట్టంబేడు డిసెంబర్ 9 ప్రభాతవార్త** .రైతులు ప్రభుత్వం అందిస్తున్న వెసులుబాట్లను సద్వినియోగం చేసుకోవాలని మంగళవారం నిర్వహించిన పొలం బడి కార్యక్రమంలో వ్యవసాయాధికారులు పిలుపు నిచ్చారు. పొలం బడికార్యక్రమం లో ఏవో సురేంద్ర రెడ్డి సారథ్యంలో రైతు లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతు ల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని దాన్ని ఎలా నివారించాలో అనే అంశంపై అవగాహన కల్పించారు. ఆయనతోపాటు ఈ కార్యక్రమం లో అగ్రికల్చర్ అసిస్టెంట్ పవన్ కుమార్ అయి కట్టు చైర్మన్ దావులూరు శేఖర్ నాయుడు, ఈ సురేష్, ఏ రాజగోపాల్, ఎం మనోజ్,, పొల్లమ్మ, ఇలాగనూరు రైతులు పాల్గొన్నారు.

## మల్టీ టాస్క్ ఓల్డ్ రికార్డ్ సాధించిన మురారి హర్షవర్ధన్

తిరుపతి క్రీడ, డిసెంబర్ 9, ప్రభాతవార్త



నాన్ స్టాప్ 200 కిలోమీటర్స్ బ్లైండ్ స్కేటింగ్ మారథాన్, ఆర్టిస్టిక్, మల్టీ టాస్క్ ఓల్డ్ రికార్డ్ సాధించిన మురారి హర్షవర్ధన్‌కు మంగళవారం శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ప్రపంచ రికార్డ్ ధ్రువపత్రాలను అందజేసారు. ఇందులో రికార్డుల న్యాయ నిర్ణర్తులుగా వచ్చిన ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఏపీ చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్. టి . రామకృష్ణ రెడ్డి, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్, శ్రీనివాస్ రావు, విశ్వచంద్ర రెడ్డి, వజ్ర ఓల్డ్ రికార్డు, పి.హరిణి, వారి ద్వారా పథకాలను బహుకరించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ మాట్లాడుతూ అంధత్వం ఉన్నా కూడా హర్షవర్ధన్ ప్రపంచ రికార్డ్ సృష్టించారు. హర్షవర్ధన్ అందరికి అదర్శం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎన్. శశిధర్, చిత్తూరు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి. బి .ఉదయ భాస్కర్. వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మురారి హర్షవర్ధన్, శిక్షకులు కోచ్ జి.ప్రతాప్, శాప్ కోచ్ వీ.జీ. ప్రేమ్ నాథ్, టాలెంట్ స్కేటింగ్ అకాడమీ కోచులు, డీఎస్సీ కోచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సత్వరమే సమస్యలు పరిష్కారించాలి :

**వెదురుకుప్పం, నవంబర్ 9 ప్రభాతవార్త :** ప్రజా సమస్యలు వెంటనే పరిష్కారించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అధికారులను ఆదేశించారు. మండలంలోని కురికుప్పంలో మంగళవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని బొమ్మన్‌దొడ్ల, నక్కలాంపల్లెలో వేసిన నూతన సిమెంటు రోడ్డు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోహన్ మురళి, తహాశీల్దార్ బాబు, సింగిల్‌విండో అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సర్పంచ్ అబుల్ రెడ్డి, కురివికుప్పం గ్రామ కమిటీ అధ్యక్షులు నాథముని రెడ్డి, నాయకులు లోకనాథ రెడ్డి, చంగల్రాయ రెడ్డి, వరప్రసాద్, రవి, చంద్రబాబు రెడ్డి, భాస్కర్ రెడ్డి, మునికృష్ణా రెడ్డి, బాబు రెడ్డి, రాజా రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, వెంకటాద్రి నాయుడు, శ్రీరాములు నాయుడు, చిరంజీవి రెడ్డి తిమ్మరాజు, రామకృష్ణా రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల సప్లై చానల్‌ల పూడికలు తీయాలి

-తవణంపల్లె మండల మీట్



**తవణంపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** మండలంలోని అన్ని చెరువుల సప్లై చానల్‌ల్లో పూడికలు తీసి నీటిని మళ్ళించాలని ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఏడాది మండలంలో వర్షాలు సమృద్ధిగా కురిసినా సప్లై చానల్స్ పూడి పోవడంతో ఇప్పటికీ పలు చెరువులకు నీరు చేరలేదని తెలిపారు. కావున చెరువులకు నీరు చేరే సప్లై చానల్స్ పూడిక తీసి సిద్ధం చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు సూచించారు. ఈసందర్భంగా ఆయా శాఖల వారిగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి అధికారులు వివరించి సమీక్ష నిర్వహించారు. ఈసమావేశంలో జడ్పీటీసీ భారతి, ఎంపీడీఓ హరిప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అనుసూయమ్మ, ఎంఈఓ హేమలత, ఏఓ ప్రవీణ్, ఉపాధి ఏపీఓ బాల, మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంకలతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కావేటిగారిపల్లిలో పశువైద్య శిబిరం

**కల్లూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త** పులిచర్ల మండలంలోని కావేటిగారిపల్లిలో మంగళవారం పశువైద్య శిబిరం రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం కింద జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారు 189 పశువులకు గ్రోమార్లు నివారణ మందు కొట్టారు. 59 దూడలకు నట్టల నివారణ మందు త్రాగించారు. 49 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేసి మందులు, మినరల్ మిక్సర్ పంపిణీ చేశారు. సోమల పశువైద్యశాల సహాయ సంచాలకులు డా. జి. శ్రీనివాసులు నాయుడు, డాక్టర్ తబ్రేజ్ భాషా, చందన ప్రియ, శ్రీహరి, అన్నస్వామి నాయుడు, చెంగల్రాయలు నాయుడు, ధనంజయ నాయుడు, శివయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా విద్యాశాఖ అధికారిగా రాజేంద్రప్రసాద్



**చిత్తూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారిగా పి.రాజేంద్రప్రసాద్ నియమితులయ్యారు. ప్రస్తుతం జిల్లా విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న బి.వరలక్ష్మి కార్వేటినగరం డైట్ ప్రిన్సిపల్‌గా ప్రభుత్వం బదిలీ చేసింది. బుక్కపట్నం డైట్ సీనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న రాజేంద్రప్రసాద్‌ను ప్రభుత్వం ఫుల్ అడిషనల్ ఛార్జ్ డిఇఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారిగా పి.రాజేంద్రప్రసాద్ రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

## సంత వ్యాపారస్తులకు సలహాలిస్తున్న సిఐ గోపి

**పుతలపట్టు, డిసెంబర్ 9, ప్రభాతవార్త** మండలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా సంత వ్యాపారస్తులకు సల హాలు సిఐ గోపి ఇచ్చారు. అనంతరం ప్రతి మంగళవారం పూతలపట్టులో జరుగు సంతకు పలు మండలాల నుండి వ్యాపారిస్తులు వ్యాపారం చేసుకోవడం వలన వాహనదారులకు రాకపోకలు ఇబ్బందులు కలగకుండా రోడ్డుకు ఇరువైపులా దూరంగా పెట్టుకునే వ్యాపారం చేసుకుని వెళ్లాలని ఆయన కోరారు. దానివలన రద్దీ ఎక్కువగా రావడం వలన ప్రజలు నడవలేని పరిస్థితిలో ఉంటున్నారని అదంతా దృష్టిలో ఉంచుకొని దుకాణదారులు కూడా ప్రజలకు సహకరించి రోడ్డుకు దూరంగా దుకాణం ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేసుకుని వెళ్లవలసి అవసరం ఉందని ఆయన కోరారు.



## కుప్పంలో రోడ్ల నిర్మాణాలకు 30.34కోట్లు మంజూరు

**కుప్పం, డిసెంబర్ 9 ప్రభాతవార్త** పంచాయతీరాజ్‌శాఖ ద్వారా కుప్పంలో రోడ్ల నిర్మాణాలకు సంబంధించి 30.34 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మంగళవారం ఉత్తర్వులుజారీ చేశారు. శాంతిపురం మండలంలో 5పనులకు 7.51కోట్లు, రామకుప్పంలో 7పనులకు 12.87కోట్లు, కుప్పంలో 18 పనులకు 13.64కోట్లు, గుడుపల్లెలో 9పనులకు 4.50కోట్లు మంజూరయ్యాయి. ఈనిధులతో మొత్తం 39 రోడ్లను58.776కి.మీ.లమేర రోడ్లను నిర్మించనున్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లాలి



**గుడుపల్లె, డిసెంబర్ 9 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం సూచించారు. మంగళవారం మండలంలోని అంగనామాల కొత్తూరు గ్రామంలో జరిగిన పార్టీ సమన్వయ కమిటీ సమావేశంకు వారు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాదిన్నర పాలనలో సూపర్ సిక్స్ పథకాల అమలుతో పాటు కుప్పానికి పరిశ్రమలు, కృష్ణాజలాలు తీసుకురావడంతో పాటు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సిఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. ఈవిషయాలు ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతంకు కృషి చేయాలి




**కుప్పం, డిసెంబర్ 9 ప్రభాతవార్త** మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ కోరారు. మంగళవారం సింగారపురం, నూలుకుంట గ్రామాల్లో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి ప్రజలకు వివరించాలన్నారు. పార్టీలో గ్రూపులు కట్టి విబేధాలు సృష్టించరాదని అందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం పార్టీ తరపున చేపట్టే కార్యక్రమాలపై చర్చించారు. సమావేశంలో టిటిడిడైరెక్టర్ వైద్యం శాంతారాం, కడ సభ్యుడు రామచంద్ర, మాజీఎంపిపి సాంబశివం, కాణిపాకం డైరెక్టర్ వసంతమ్మ సర్పంచ్ సంతోష్, నేతలు హైదర్ వలీ, చంద్రశేఖర్, విభూషణ్, మోహన్, చంద్ర, ప్రకాష్, ఆర్ముగం, అంజి పాల్గొన్నారు. అనంతరం శివాజీ అనే వ్యక్తికి 3.31లక్షల సిఎంఆర్‌ఎఫ్‌చెక్కును అందజేశారు.

## ఇ-సైకిళ్లపై ప్రజలకు అవగాహన

**కుప్పం, డిసెంబర్ 9 ప్రభాతవార్త** కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) ద్వారా ప్రజలకు తక్కువ ధరకే ఇ – సైకిళ్లను అందించాలని సిఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారు. దీనిపై ప్రజలకు విస్తృత అవగాహనకల్పిస్తున్నారు. మంగళవారం స్థానిక మూడో సచివాలయం వద్ద ఇ – సైకిళ్లను నేతలు ప్రదర్శించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జిమ్‌దాము, సోమశేఖర్, ఎంఆర్ సురేష్, కార్పొరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, నేతలు శ్రీధర్, బాలాజీ, చంద్ర, శ్రీకాంత్, జమీర్, లోకేష్, సచివాలయ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి 5లక్షలచెక్కు అందజేత

**కుప్పం, డిసెంబర్ 9 ప్రభాతవార్త** మండలంలోని నూలుకుంటకు చెందిన తెదేపా కార్యకర్త పూజారి వెంకటేష్ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దీంతో తెదేపా తరపున అతనికి సభ్యత్వ భీమా కింద మంజూరైన 5లక్షల చెక్కునుమంగళవారం ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్‌డా॥ కంచర్ల శ్రీకాంత్, ఎపిఐఐసి డైరెక్టర్ మల్లానూరు ప్రేమ్‌కుమార్ అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉ ంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజగోపాల్, కాణిపాకం బోర్డు మెంబర్ వసంతమ్మ, క్లస్టర్ ఇన్‌చార్జ్ హైదర్ వలీ, స్థానిక నేతలు పాల్గొన్నారు.



# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం



## కలెక్టర్ సుడిగాలి పర్యటన

– ప్రభుత్వ పాఠశాలలు తనిఖీలు

**బంగారుపాళ్యం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** కలెక్టర్ సుమిత్‌కుమార్ మండలంలో మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు, సలహాలను ఉపాధ్యాయులకు ఇచ్చారు. మండలంలోని కీరమంద జడ్పీ ఉన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధనను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో రూ.5 లక్షలతో నిర్మిస్తున్న వంటగది పనులను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మధ్యాహ్న భోజనంను భుజించారు. విద్యార్థులకు ప్రభుత్వం ఆదేశించిన మెను ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. రుచి, శుభ్రత తప్పక పాటించాలని సూచించారు. పాఠశాలలో అదనపు తరగతి గదులు నిర్మించాలని మాజీ ఎంపిటిసీ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ బాబులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే విద్యార్థులకు ఆట స్థలం మంజూరు చేయాలని తల్లితండ్రులు కలెక్టర్‌ను కోరారు. అనంతరం బండ్లదొడ్డి గిరిజన ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాల పైకప్పు ఊడిపోవడంతో విద్యార్థులకు ఇబ్బందిగా వుందని తల్లిదండ్రులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలల మరమ్మత్తు కోసం రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే సాముచేనుమిట్టకు రహదారి ఏర్పాటు, సెల్ టవర్ సిగ్నల్స్ సక్రమంగా రావడం లేదని యువత కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వేపనపల్లిలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, బండ్లదొడ్డిలో బెల్టుషాపుల వల్ల మద్యం బాబుల ఆగడాలు అధికంగా వున్నాయని ప్రజలు కలెక్టర్ దృష్టికి తెచ్చారుతహసి ల్దారు షబీర్‌భాషా, మండల టిడిపి అధ్యక్షుడు ఎన్‌పి ధరణి, పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఖోఖో సంఘ సంయుక్త కార్యదర్శిగా బాలాజీ

చిత్తూరురూరల్, డిసెంబరు 9 ప్రభాతవార్త:

ఈనెల 7న ఏలూరు నందు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖోఖో సంఘ కార్యవర్గ ఎన్నికల్లో చిత్తూరు జిల్లా మాజీ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎ.బాలాజీని రాష్ట్ర ఖోఖో సంఘ సంయుక్త కార్యదర్శిగా, హెచ్ రాజేష్‌కుమార్‌ను ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా ఖోఖో సంఘ అధ్యక్షులు ఎన్ ప్రవీణ్ తెలిపారు. కాగా వీరి ఎంపిక పట్ల ఖోఖో సంఘ సభ్యులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.





## రోడ్డువిస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**చిత్తూరురూరల్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** చిత్తూరు నగరంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పను లను ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మంగళ వారం పరిశీలించారు. పలమనేరు రోడ్డు దర్గా సర్కిల్ నుంచి ఇరువారంవరకు జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులతోచర్చించారు. కన్నన్ కళాశాల వద్ద జరుగుతున్న ప్రహరీగోడ పనులను పరిశీలించి పనులలో నాణ్యత వుండాలని, అలాగే ఇరువారం ఆంజనేయస్వామి ఆలయం ఎదురుగా జరుగుతున్న విస్తరణ పనులను వేగం పెంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, కార్పొరేటర్లు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసమేబీపీఎస్, ఎల్ఆర్ఎస్ పీకేఎమ్ ఉడా ఛైర్మన్ సురేష్ బాబు

**పుంగనూరు డిసెంబర్ 9 ప్రభాతవార్త** బీపీఎస్, ఎల్ఆర్ఎస్ పథకాలను అర్హులైన ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పీకేఎమ్ ఉడా ఛైర్మన్ సురేష్ బాబు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు గొప్ప సువర్ణ అవకాశాన్ని కల్పించిందని తెలిపారు. బీపీఎస్, ఎల్ఆర్ఎస్ దరఖాస్తు ప్రక్రియ, వాటి ప్రయోజనాలు గురించి వివరిస్తూ భవనాలు, లేఔట్లు సకాలంలో చట్టబద్ధం చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని చెప్పారు. అనంతరం పట్టణంలోని వివిధ భవనాలు, లేఔట్లను ఆయన సందర్శించారు. అక్రమ లేఔట్లను ఏర్పాటు చేసి విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కమిషనర్ మధుసూదన్ రెడ్డి మధు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ జగదీష్, సి వి రెడ్డి, మాధవరెడ్డి, సుహర్ భాష తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుకు మరమ్మతు చేయండి

**పుంగనూరు రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త** మున్సిపాలిటీ పరిధిలోని నాగప్పాలెం రోడ్ తీవ్రంగా అధ్వానంగా మారింది. రోడ్డంతా ఏర్పడ్డ గుంతల కారణంగా ప్రతిరోజు వందలాది వాహనాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అకస్మాత్తుగా గుంతల్లో బండి స్కిడ్ అవ్వడం, బైక్‌లు పడిపోవడం తరచుగా జరుగుతుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా ఈ మార్గాన్నే ఉపయోగించి స్కూల్‌కి వెళుతున్న చిన్నారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రోడ్డు పరిస్థితి పూర్తిగా ఇబ్బందికరంగా ఇబ్బందికరంగా మారి ప్రజలకు నిత్య సమస్యైంది. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పూతలపట్టులో సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలి



**కాణిపాకం,డిసెంబర్ 9 ప్రభాతవార్త:** పూతలపట్టు నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు చేయాలని ఏపీ రాష్ట్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల శాఖ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్‌ను జిల్లా జనసేన నాయకులు ఎం.మహేష్‌స్వేరో మంగళవారం మంగళగిరిలో కలసి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జిల్లాలోని పూతల పట్టు నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలను ఏర్పాటుచేసి వందలాది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఎంఎస్ఎంఈ శాఖ ద్వారా ప్రత్యేక అవకాశాలు కల్పించాలని తెలిపారు. తద్వారా వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చునని ఛైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తమ్మిరెడ్డి శివశంకర్ సానుకూలంగా స్పందించినట్లు మహేష్ స్వేరో తెలిపారు.

## పలమనేరు కోర్టు ఎజిపిగా కట్టా జగదీష్

**పలమనేరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** పలమనేరు కోర్టు ఎజిపిగా కట్టా జగదీష్ నియమితులయ్యారు. ఈ మేరకు సంబధింత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడుగా ఉన్న ఈయన ఎజిపిగా నియమితులు కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు, తనకు పదవి లభించేందుకు సహకరించిన సిఎంచంద్రబాబునాయుడుకు, ఎమ్మెల్యేఅమరనాథరెడ్డికిఆయనకృతజ్ఞతలు తెలిపారు.




## భూసార పరీక్షలపై అవగాహన కల్గి వుండాలి



**చౌడేపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త** భూసార పరీక్షలపై విద్యార్థులు అవగాహన కల్గి వుండాలని జిల్లా వనరుల కేంద్రం అధికారిణి లక్ష్మీ ప్రసన్న అన్నారు. " స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం-2025 "కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా స్థానిక ఉన్నతపాఠశాల విద్యార్థులకు భూసార పరీక్షలు, మట్టినమూనా సేకరించే విధానాలపై అవగాహన కల్పించారు. భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల భూమిలోని పోషక విలువలు తెలుస్తాయనీ, ఎలాంటి మందులు వేయాలన్న అవగాహనకు వస్తారన్నారు. అంతే కాకుండా పెట్టుబడుల ఖర్చు తగ్గుతుందన్నారు. ఈ విషయాలన్నీ పాఠ్యాంశాలలో వుంటాయనీ అవగాన కల్గి వుండాలన్నారు. అనంతరం విద్యార్థులచే మట్టి నమూనాలను సేకరించే విదానాన్ని చూపించారు. ఎడిఎ శివకుమార్, ఎంఇఓలు కేశవరెడ్డి, తిరుమలమ్మ, ఎఓ మోహన్‌కుమార్, ఉపాధ్యాయులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బోధనపై పూర్తి నివేదిక ఇవ్వాలి

**సదుం, డిసెంబర్ 9 ప్రభాతవార్త** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బోధన పనితీరుపై ప్రత్యేక బృందం పరిశీలించి పూర్తి నివేదికలను అందజేయాలని మండల విద్యాశాఖ అధికారులు దామోదరం, నటరాజన్ అన్నారు. సోమ, మంగళ వారాలల్లో రెండు రోజులపాటు సదుం జడ్పీ హైస్కూల్లో టీచ్ టూల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులలో ఎంఈఓ లు మాట్లాడుత టీచ్ టూల్స్ కార్యక్రమానికి మండలంలోని ప్రాథమిక పాఠశాలకు చెందిన ముగ్గురు, జడ్పీ హైస్కూల్స్ కు చెందిన 9 మందిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపిక చేసిన 13 మందికి రెండు రోజులు పాటు శిక్షణ ఇచ్చి అనంతరం పాఠశాలల్లో ఉపాధ్యాయులు అందిస్తున్న బోధన తీరుపైన, పిల్లల విద్య సామర్థ్య ప్రమాణాల పైన అంచనాలు వేసి నివేదికలను తయారు చేస్తారని తెలిపారు. రీసోర్సు పర్సన్స్ సుబ్రహ్మణ్యం, ఖాదర్ భాషా ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కోడి పందాల శిబిరంపై దాడి -9మంది అరెస్టు

తొట్టంబేడు,డిసెంబర్ 9 ప్రభాతవార్త:మండలంలో విచ్చల విడిగా సాగుతున్న కోడిపందెముల శిబిరాలపై పోలీసులు దాడి ప్రారంబించారు. మండలంలోని మారుమూల గ్రామమైన పిల్లమేడు అడవుల్లో విచ్చల విడిగా కోడి పందెముల శిబిరాలు సాగుతున్నాయి. రహస్య సమాచారం మేరకు సిఐ తిమ్మయ్య, ఆయన సిబ్బంది మంగళవారం తన సిబ్బందితో కలసి ఆకస్మికంగా దాడి జరిపారు. పోలీసుల సంచారాన్ని గమనించిన కొందరు తప్పించుకుపోగా 9 మందిని అదుపులో తీసుకున్నట్లు సిఐ తిమ్మయ్య వివరించారు. వారి నుంచి రూ.10,700 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ వివరించారు.

# దెబ్బతిన్న రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు



గూడూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త: ఏపిఆర్ఆర్ఎస్‌పి పథకం కింద నియోజకవర్గం దెబ్బతిన్న రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలకు 10 కోట్ల 27 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు అయ్యిందని శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ప్రభుత్వం నుండి పలురోడ్లు దెబ్బతిని ప్రజలు రాకపోకలతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్స్ స్ట్రెంగ్తనింగ్ ప్రాజెక్ట్ పథకం కింద వాకాడు, కోట, చిట్టమూరు, గూడూరు మండలాల్లో 9 రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేశారు. గూడూరు మండలం ఎంసి రోడ్ పోటుపాలెం రోడ్ 2 కోట్ల 13 లక్షలు, కోట మండలం గూడూరు తూపిలిపాలెం రోడ్ దొరువుకట్ట పిఆర్ రోడ్ వయా అల్లంపాడు 2 కోట్ల 61 లక్షలు, గోవిందపల్లి రోడ్ దొరువుకట్ట 81 లక్షలు, వీరారెడ్డి సత్రం తిమ్మానాయుడు పాలెం వయా వెంకన్నపాలెం 42 లక్షలు, ఆర్అండ్‌బి రోడ్ వంజివాక హెచ్‌డబ్ల్యూ 39 లక్షలు, వాకాడు మండలం జిడి రోడ్ దుగ్గవరం ఆర్అండ్‌బి రోడ్ వయా కోడివాక 1 కోటి 53 లక్షలు, చిట్టమూరు మండలం ఆలేటిపాడు వాకాడు చిట్టమూరు ఆర్అండ్‌బి రోడ్ 90 లక్షలు, ఒడి రోడ్ ఆలేటిపాడు 72 లక్షలు, గుణపాటి పాలెం పెళ్లకూరు 76 లక్షలు, నియోజకవర్గం అభివృద్ధి కొరకు 10 కోట్ల 27 లక్షల రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్‌కి, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

# గూడూరు డివిజన్

## ఆటో, బైక్ ఢీ- మహిళ మృతి

కోట, డిసెంబర్ 9 ప్రభాతవార్త: మండలంలోని గూడలి గ్రామానికి చెందిన భార్యభర్తలు మల్లికార్జున్, లావణ్య గూడలి నుంచి గూడూరుకు బైక్‌లో వెళుతుండగా చిట్టేడు సమీపంలో గూడూరు నుంచి కోట వైపు వస్తున్న ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో లావణ్య (28) అక్కడికక్కడే మృతిచెందింది. భర్త మల్లికార్జున్‌కు తీవ్ర గాయాలు కావడంతో గూడూరుకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు తెలిపారు. ఆ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తూపిలిపాలెంను పంచాయతీ చేయాలి



వాకాడు, డిసెంబర్ 9 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోతున్న పంచాయతీల పునర్విభజనలో భాగంగా తూపిలి పాలెం గ్రామమును పంచాయతీగా చేయాలని జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, జెమిని కొత్తపాలెం గ్రామ మాజీ సర్పంచి ఆర్‌కెటి.మహేంద్ర , పట్టపు కాపులు కలిసి మంగళవారం మండల తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్‌కు వినతి పత్రమును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, మాజీ సర్పంచ్ మహేంద్ర, పట్టపు కాపులు తహసిల్దార్‌తో మాట్లాడుతూ జెమిని కొత్తపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న తూపిలిపాలెంను పంచాయతీ చేయాలని సూచించారు. తూపిలిపాలెం సుమారు 1400 ఓటర్లుగా ఉన్న గ్రామమని, ఎనిమిది వందలు గృహాలు ఉన్నాయని, పట్టపు కాపురస్తులే జీవిస్తున్నారని తెలిపారు. పంచాయతీ పునర్విభజనలో కార్యక్రమంలో భాగంగా తూపిలి పాలెం గ్రామమును పంచాయతీగా ప్రకటిస్తే అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందన్ని తహసిల్దార్‌కు సూచించారు. బంగాళాఖాతం సముద్రం ఆనుకొని ఉన్న గ్రామాలు నుండి కెనాల్ దాటుకొని గ్రామానికి వెళ్లాలని, వర్షాలు, తుఫానులు వచ్చిన బస్సు సౌకర్యం లేదని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నామని తక్షణం జెమిని కొత్తపాలెం పంచాయతీ నుండి కొత్తగా తూపిలి పాలెం పంచాయితీని ప్రకటిస్తే అన్ని విధాల సౌకర్యంగా ఉంటుందన్ని తెలియజేశారు. తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ స్పందించి మాట్లాడుతూ విన్నపం మేరకు ఉన్నతాధికారుల దృష్టికి నివేదికను పంపిస్తానని చెప్పారు.

## ఆసుపత్రిలో సమస్యలను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే కురుగొండ్ల



బాలాయపల్లి, డిసెంబర్ 9 ప్రభాతవార్త : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేసారు. రికార్డులు, అన్ని గదులు, మందులను పరిశీలించారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకంలో పరీక్షలు చేయించు కొనేందుకు వచ్చిన గర్భవతులను వైద్య సేవలపై ఆరా తీసారు. వారు బాలాయపల్లి హాస్పిటల్ వైదులపట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. జయంపులో హాస్పిటల్‌లో సరైన వసతులు, భవనాలు లేవని ఎమ్మెల్యే అన్నారు. జయంపులో నూతన భవన ఏర్పాటుకు స్థల పరిశీలనా చేయాలనీ తహసీల్దార్ విజయలక్ష్మిని ఆదేశించారు. హాస్పిటల్ సిబ్బందికి ఎంఎల్‌ఏ పలు సూచనలు చేసారు. హాస్పిటల్ భవనం వర్షానికి కురుస్తుందని వైద్యాధికారిణి లిఖిత, సిబ్బంది, ఇంకా పలు సమస్యలు ఎంఎల్ఏ దృష్టికి వైద్యులు తీసుకొని వచ్చారు. ఎంఎల్ఏ నూతన భవనాన్ని త్వరి తగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశం చారు. వెంకటగిరిలో నూతన డయాలసిస్ కేంద్రమని ఏర్పాటు చేసినట్లు ఎంఎల్ఏ తెలిపారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు రావి సత్యమనాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రావి మస్తాన్ నాయుడు, వైద్య సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ నిర్ణయం మార్చుకోవాలి

వెంకటగిరి, డిసెంబర్ 9 ప్రభాతవార్త: మండల కేంద్రమైన వెంకటగిరి తహసిల్దార్ కార్యాలయం ఎదుట టెట్ పరీక్షలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునః పరిశీలన పిటిషన్లు వేయాలని, విద్య హక్కు చట్టానికి తగు సవరణలు చేయాలని కోరుతూ యూటీఎఫ్ నేతలు నిరసన చేపట్టారు. సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులందరూ రెండు సంవత్సరాల్లో టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ పాస్ కావాలని లేకుంటే వారిని సర్వీస్ నుంచి తొలగించాలని 2025 సెప్టెంబర్ 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై నిరసన వ్యక్తం చేశారు.ఈ నిరసనలో వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాల యుటిఎఫ్ నేతలు కుమారస్వామి, ఉదయ్ కుమార్, రత్నశేఖర్, శివకుమార్, చిరంజీవి, మీనాక్షి, సుధీర్, మహిళ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## 70 వేల మందికి పైగా సంతకాల సేకరణ

**- వైసిపి నియోజకవర్గ సమన్వయ నేదురుమల్లి**



వెంకటగిరి, డిసెంబర్ 9 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తున్నందుకు నిరసనగా నియోజకవర్గంలో 70 వేల మందికి పైగా సంతకాలు పెట్టారని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరి నేదురుమల్లి భవనంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేశారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రవేటు చేయడం దారుణము మన్నారు. ప్రైవేట్ కాలేజీలో పని చేసే సిబ్బందికి ప్రభుత్వం జీతాలు ఇస్తుందని, మెడికల్ సీట్లను ప్రైవేటు వ్యక్తులు కొన్ని భర్తీ చేసుకోవచ్చని ఇలా అసంబద్ధంగా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాలయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్లు ధనియాలు రాదా, ఎంఏ నారాయణ, శంకరయ్య, సుబ్బారావు, నాయకులు మురళీకృష్ణ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవో సంఘం అధ్యక్షులుగా పనింద్ర ఎన్నిక




వెంకటగిరి, డిసెంబర్ 9 ప్రభాతవార్త: ఏపీ ఎన్‌జిజిఓ అసోసియేషన్ వెంకటగిరి తాలూకా ఎన్నికలు ఎంపీడీవో సమావేశ మందిరం నందు నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎస్‌వి.శ్రావణ్ కుమార్, టి.సుబ్రహ్మణ్యం, సహాయ ఎన్నికల అధికారిగా సి.రఘు, ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియలో భాగంగా ఒక్కొక్క పోస్టుకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి శ్రావణ్ కుమార్ ప్రకటించారు. అధ్యక్షులుగా డి.ఫణీంద్ర కుమార్, సహా అధ్యక్షులుగా పి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా బి.సాయి శబరి, వి.శ్రీనివాసులు, పి.వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా టి.సాయి కిరణ్, సహ కార్యదర్శులుగా పి.గోపాలకృష్ణయ్య, పి.కిషోర్ కుమార్, బి.కస్తూరిబాయి, మహిళ సహ కార్యదర్శిగా ఏ.భవ్య జ్యోతి కోశాధికారిగా పి.శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వీధి వ్యాపారులకు భద్రత కల్పించాలి

గూడూరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త: వీధి వ్యాపారులకు ప్రభుత్వం భద్రత కల్పించాలని వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శశి కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద వీధి వ్యాపారులకు అవగాహన కల్పించి కర్ర పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు పట్టణంలో వందలాది మంది వీధి వ్యాపారులు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు అన్నారు. వీధి వ్యాపారుల రక్షణ మరియు క్రమబద్ధీకరణ చట్టంపై ఈ నెల 15వ తేదీన తిరుపతి నగరంలో వీధి వ్యాపారులకు సంబంధించిన చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్, ఏ ఐటియుసి నియోజవర్గ కార్యదర్శి నారాయణ, నాగేంద్ర, మీరా భాయ్, పుల్లయ్య, చాన్ భాషా, చిన్ని, పద్మమ్మ, మాతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సస్పెండ్ చేసిన ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

**- ఏపీపీ టీడీ నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర జిల్లా నేతలు**





తిరుపతి హెల్త్, డిసెంబర్ 9 ప్రభాతవార్త: తిరుపతి జిల్లాలో సస్పెండకు గురైన ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర జిల్లా నేతలు డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లాలో తన ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్న డిపిటిఓ వైఖరికి నిరసనగా మంగళవారం తిరుపతిలో దశల వారి పోరాటంలో భాగంగా మహా ధర్నా చలో డిపిపిటిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ తిరుపతి డిపో నుండి బస్టాండ్ మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ అలాగే గాంధీ విగ్రహం మీదుగా ఆర్ఎం కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి చెంచులయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యల పై ఇచ్చిన మెమొరాండంలోని అంశాలను జిల్లా కమిటీని పిలిపించి సమస్యలను వెంటనే పరిష్కరించవలసినదిగా డిపిటిఓని కోరారు. జిల్లా అధ్యక్షులు డివిఆర్ కుమార్ మాట్లాడుతూ డిపిటిఓ జిల్లా వ్యాప్తంగా గత 40 రోజులుగా ఉద్యమం చేపడుతుంటే సమస్యలను పరిష్కరించకపోవడం చాలా దారుణం అన్నారు. జిల్లా సెక్రెటరీ బిఎస్ బాబు మహా ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 1/2019 సర్క్యులర్‌ను జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని డిపోలలో నూతన చార్టులను వేయాలన్నారు. స్త్రీ శక్తి పథకానికి రద్దీ పెరిగి, 100 దాటిన అన్ని రూట్లలలో సర్వీసులను పెంచాలని డిమాండ్ చేసారు. ఈ సమస్యల పరిష్కరించకుంటే దశలవారీగా ఆందోళనలు చేపట్టడంతో పాటు, అసోసియేషన్ రాష్ట్ర మహాసభ తర్వాత పెద్ద ఎత్తున ఉద్యమాలు యుద్ధం ప్రకటించనున్నట్లు ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ నాయకులు సన్యాసిరావు, టీవీ లక్ష్మి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుణశేఖర్ జిల్లా ట్రెజరర్ సతీష్, అసిస్టెంట్ సెక్రటరీ ఆర్ముగం, నాగేశ్వరావు, జిల్లా ప్రచార కార్యదర్శి తాళ్ళ మోహన్ జిల్లా వ్యాప్తంగా అన్ని డిపో నుండి డిపో అధ్యక్ష, కార్యదర్శులు గ్యారేజ్ అధ్యక్ష, కార్యదర్శులు అన్ని స్థాయి నాయకులు మహిళా సోదరిమణులు ఉద్యోగస్తులందరూ కూడా వందలాది మంది భారీగా హాజరయ్యారు.

## పేపర్ పేట్లు తయారీ గోడౌన్‌లో చోరీ

**రూ.7 లక్షల విలువైన సామాగ్రి అపహరణ**

పలమనేరు, డిసెంబర్ 9 ప్రభాతవార్త: పలమనేరు ఇండస్ట్రియల్ ఎస్టేట్లో పేపర్ ప్లేట్ల తయారీ గోడౌన్‌లో చోరీ జరిగింది. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు షెటర్ తాళాలు పగులగొట్టి తయారు చేసిన ప్లేట్లలతో పాటు రూ.1 లక్ష నగదు సుమారు 7 లక్షల విలువైన మిషనరీ యంత్ర సామాగ్రి అపహరించారు. రాత్రి 7 గంటలకు గోడౌన్ తాళాలు వేసి వెళ్ళి పోయానని ఉదయం వచ్చి చూసే సరికి చోరీ జరిగినట్లు గుర్తించామని యజమాని ఆరోపించారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా జరిగిన చోరీని గుర్తించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బస్సుషెల్టర్‌కు రూ.5 లక్షలు మంజూరు

కోట, డిసెంబర్ 9 ప్రభాతవార్త: కోట క్రాస్‌రోడ్డులోని బస్సు షెల్టర్ నిర్మాణానికి తిరుపతి ఎంపీ గురుమూర్తి తన కోటా నుంచి రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు కోట మండల వైసీపీ కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి చెప్పారు. ఆ మేరకు ఎంపీ గురుమూర్తికి గూడూరు వైసీపీ సమన్వయకర్త మేరిగ మురళీధర్‌కు సంపత్‌కుమార్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గత మూడేళ్లుగా కోట క్రాస్‌రోడ్డులో బస్సు షెల్టర్ లేక ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ప్రయాణికులు ఎన్నో అవస్థలకు గురయ్యారు. ఈ క్రమంలో ఎంపీ నిధులు మంజూరు కావడంతో అవస్థలు తీరనున్నాయి.

## పుచ్చలపల్లి వద్ద రివిట్‌మెంట్ వాల్ నిర్మించాలి

కోట, డిసెంబర్ 9 ప్రభాతవార్త: మండలంలోని పుచ్చలపల్లి పొర్లుకట్ట వద్ద రివిట్‌మెంట్ వాల్ నిర్మించాలని రాష్ట్ర వైసీపీ పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి పాదర్తి రాధాకృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మంగళవారం పుచ్చలపల్లి గ్రామం వద్ద విలేఖరులతో మాట్లాడుతూ తరచూ వరదలు, తుపానులు వస్తే స్వర్ణముఖి నదికి ప్రవాహం ఉధృతంగా ఉంటుందని, ఈ నేపథ్యంలో పుచ్చలపల్లి వద్ద పొర్లుకట్టలు బలహీనంగా ఉండటంతో ఏ మాత్రం తెగిపోయినా ఇటు అటు పది గ్రామాల ప్రజలు ముంపునకు గురవుతారని చెప్పారు. అనేక సంవత్సరాల నుంచి ప్రజాప్రతినిధులకు చెప్తున్నా తాత్కాలిక పనులు చేస్తున్నారే తప్ప శాశ్వతమైన నిర్మాణాలు చేపట్టడం లేదన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతానికి రెండుసార్లు కలెక్టర్ స్వయంగా వచ్చి పరిస్థితిని చూసి వెళ్లారని చెప్పారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి : సీఐ



నాయుడుపేట రూరల్, డిసెంబర్ 9 ప్రభాతవార్త: డిసెంబర్ 15 నుంచి ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని లేనిపక్షంలో పెట్రోల్‌బంకులో పెట్రోల్ కూడా పట్టరని నాయుడుపేట అర్బన్ సీఐ బాబి అన్నారు. నాయుడుపేట మండలం మేనకూరు సెజ్ పరిధిలోని ద్విచక్ర వాహనదారులను ఆపి హెల్మెట్‌పై అర్బన్ సీఐ బాబి, ఎస్ఐ ఆదిలక్ష్మిలు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ ధరించి ప్రాణరక్షణ పొందాలని కోరారు. డిసెంబర్ 15 నుంచి నిబంధనలు కఠినతరంగా ఉంటాయని స్పష్టం చేశారు. డిసెంబర్ 15 నుంచి హెల్మెట్ లేని వారికి పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ కూడా పట్టరని తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని కోరారు. ప్రమాదాలు జరిగిన సమయంలో తలకు గాయాలు కావడం వల్లనే మృత్యువాతపడుతున్నారనేది అందరూ గమనించాలని కోరారు.

## విద్యతో అంగవైకల్యాన్ని జయించవచ్చు



తడ, డిసెంబర్ 9 ప్రభాతవార్త: ప్రతిభతో పట్టుదలతో దివ్యాంగులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అన్ని రంగాలలో రాణిస్తున్నారని మండల విద్యాశాఖ అధికారులు వేములు, మల్లికార్జునరావు పేర్కొన్నారు. మంగళవారం తడ భవిత పాఠశాల నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జన విజ్ఞాన వేదిక సహకారంతో ఘనంగా నిర్వహించారు దివ్యాంగుల విద్యార్థులకు పలు రంగాలలో రాణిస్తున్న వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపారు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు కల్పన, కిరణ్, చెంగయ్య, సురేష్ బాబు, హరిత పాల్గొన్నారు.

## ఏడుగురు అమ్మల విశేషాలంకారాలు



శ్రీకాళహస్తి, డిసెంబర్ 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న ఏడుగంగమ్మల జాతర సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేకాలంకారాలు,సప్పరాలను రూపొందించారు. వివిధ అమ్మవార్ల అలంకా రాలను పరిశీలిస్తే పెండ్లిమండపం వద్ద ప్రతిష్టించు అమ్మవారు పొన్నాలమ్మకు కాత్యాయిని దేవి అలం కారం రాజరాజేశ్వరి విశ్వరూప ప్రభ అశ్వాలు,మయూర వాహనాలు, కొండమిట్ట (బేరివారి మండపం వద్ద) ముత్యాలమ్మకు శ్రీ కనకదుర్గాదేవి అలంకారం పుష్ప ప్రభ సింహావాహనం, జయరామారావు వీధిలోని అమ్మవారికి త్రిశూల మహాశక్తి ప్రభ భవాని అలంకారం హంసల వాహనం, గోపురం వద్ద ఏర్పాట్లు చేసిన సన్నిధివీధి అమ్మవారికి శ్రీరేణుకాదేవి అలంకారం సింహావాహనం, తేరువీధి బాపన వీధి నల్ల గంగమ్మకు మహాకాళికా దేవి అలంకారం ముత్యాల మండపం, సింహగర్జన వాహనం గాంధీవీధి గంగమ్మకు శ్రీజ్వాలా త్రిపుర సుందరి అలంకారం, మయూర వాహన ప్రభ,కొత్తపేట గంగమ్మకు భువనేశ్వరిదేవికి శీతలాంబదేవి అలంకారం నాగేంద్ర వాహనంపై అమ్మవారి ప్రతిష్టతో తీర్చి దిద్దుతున్నారు.

## పుత్తూరులోనే వెహికల్ ఫిట్‌నెస్ సెంటర్

**విజయ్‌బాబుకు మంత్రి హామీ**



పుత్తూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త : పుత్తూరు నుంచి బంగారుపాళెం తరలిపోయిన వెహికల్ ఫిట్‌నెస్ సెంటర్‌ను తిరిగి పుత్తూరులో ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటానని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి హామీ ఇచ్చినట్టు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు తెలిపారు. పుత్తూరులో వుండే వెహికల్ ఫిట్‌నెస్ సెంటర్‌ను బంగారుపాళెంలో ఏర్పాటు చేయడం వల్ల వివిధ వాహనాల యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని. దీని వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని మంగళవారం ఫోన్‌లో మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆ మేరకు ఆయన హామీ ఇచ్చినట్టు తెలిపారు. అలాగే ఈ విషయమై తిరుపతి జిల్లా రవాణా శాఖాధికారి మురళిమోహన్‌కు కూడా వినతిపత్రం ఇచ్చారు. స్థానికంగా వుండే సెంటర్‌ను బంగారుపాళెం తరలించడం వల్ల వాహన యజమానులతో పాటు వివిధ పాఠశాలలు, కాలేజీల వాహనాలు, లారీలు, ట్రాక్టర్‌ల యజమానులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. వెంటనే వెహికల్ ఫిట్‌నెస్ సెంటర్‌ను పుత్తూరుకు మార్చాలని కోరారు.

## సత్ఫలితాలిస్తున్న లోకేష్ అమెరికా పర్యటన

**ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్**



పుత్తూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త : రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన సత్ఫలితాలను ఇస్తోందని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా జరుగుతున్న అమెరికాలో పర్యటనలో లోకేష్‌తో పాటు ఎమ్మెల్యే కూడా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ముందుకు వెళుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులకు పూర్తి అనుకూలంగా వుందన్నారు. విశాఖపట్నం ఐటి, డేటా హబ్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. సెమీ కండక్టర్, ఎఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని అమెరికాలో కంపెనీల యాజమాన్యాలను విజ్ఞప్తి చేశారని తెలిపారు.

## 4.70కోట్లతో ఆఫీసర్స్ గెస్ట్‌హౌస్

కుప్పం, డిసెంబర్ 9 ప్రభాతవార్త : సిఎం చంద్రబాబునాయుడు చొరవతో కుప్పంలో నూతనంగా 4.70కోట్లతో నిర్మించే ఆఫీసర్స్ గెస్ట్‌హౌస్ నిర్మాణంకు మంగళవారం ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ ముని రత్నం భూమిపూజ చేశారు. ఈ అతిథి గృహాని గుడుపల్లె మండలంలో ఉంటూ కుప్పం పట్టణానికి సమీపంలో ఉన్న గుత్తార్లపల్లి వద్ద నిర్మించనున్నారు. కార్యక్రమంలో టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారా ం, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, ఏరియా ఆస్పత్రి వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, కడ సభ్యుడు రామచంద్ర, కాణిపాకం బోర్డు సభ్యుడు నరేష్, నాను తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ దివ్యాంగులకు చేయూత



సూళ్లూరుపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట వారి ఆధ్వర్యంలో 60 మంది దివ్యాంగులకు చీరలు దుప్పట్లు లుంగీలు లయన్స్ క్లబ్ సభ్యులు ఆదిశేషారెడ్డి, అప్పారావు, మధుసూదన రెడ్డి హరీష్ సహకారంతో అందజేశారు మనోధైర్యంతో దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలని అందరికీ ఆదర్శంగా నిలవాలని లయన్స్ క్లబ్ నిర్వాహకులు తెలియజేశారు. డిడివో జాలిరెడ్డి, ఎంపీడీవో మురళీకృష్ణ తాడిపత్రి ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం చైర్మన్‌కు సన్మానం



సూళ్లూరుపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ జనసేన నేత కొట్టే సాయిప్రసాద్‌ని సూళ్లూరుపేట పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు పొన్నం కాటయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేత వేనాటి ప్రవీణ్ రెడ్డి మల్లికార్జున శర్మ రాఘవేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం :ఎమ్మెల్యే



వెంకటగిరి, డిసెంబర్ 9 ప్రభాతవార్త: కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య పేదలకు అందుతుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని బంగారు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్పటల్లో పేదలకు కావలసిన అన్ని రకాల మందులు ఉన్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో వైద్యం నిర్వీర్యం చేసిందని తెలిపారు. హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి ఉచితంగా 40 వేల రూపాయలు విలువ కలిగిన ఇంజక్షన్ ఇస్తారని చెప్పారు.పేషంట్ల వివరాలు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట డాక్టర్ శివకృష్ణారెడ్డి, మాజీకురుగొండ్ల ఏఎంసి చైర్మన్ సీసీ నాయుడు, నాయకులు ఆనంద్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## స్థలానికి పట్టా ఇవ్వాలని నిరసన

వెంకటగిరి, డిసెంబర్ 9 ప్రభాతవార్త: క్రాస్ రోడ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన చోట కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి వెంటనే స్థలానికి పట్టా ఇవ్వాలని దళిత సంఘాల నాయకులు తహసిల్దార్ నరసింహారావు వినతిపత్రం అందజేశారు. అంబేద్కర్ విగ్రహం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు దళిత సంఘం నాయకులు నిరసనగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, పి రవి, జాన్, నారి సురేష్, ప్రజా గాయకులు చెంచు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసును చేధించిన వరదయ్యపాలెం ఎస్సై

**- నలుగురు నిందితులు అరెస్టు, రిమాండ్‌కు తరలింపు**

వరదయ్యపాలెం మండలం లక్ష్మీపురంలో ఇటీవల జరిగిన హత్య కేసును పోలీసులు చేధించారు.స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ తమ సిబ్బందితో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి హత్య కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.సిఐ కథనం మేరకు.. వరదయ్యపాలెం సిఎల్ఎన్ పల్లె మిట్ట హరిజనవాడలో గత నెల 30వ తేదీన గ్రామానికి చెందిన వంట మాస్టర్ హరి (33) అనే వ్యక్తిని గుర్తు తెలియని దుండగులు హత్య చేసి పాడుబడిన ఇంట్లో పడేసి వెళ్లిపోయారు. సమాచారం అందుకున్న ఎస్ఐ మల్లికార్జున సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. తమిళనాడు రాష్ట్రం చెన్నై నుండి గ్రామంలో వచ్చి నివాసముంటున్న గౌతమ్, ప్రేమ్ కుమార్ అనే అన్నదమ్ములు ఇద్దరు హరితో స్నేహంగా ఉండేవారు. వీరిలో గౌతం స్థానికంగా ఏసీ పరిశ్రమలో పనిచేస్తుండగా, ప్రేమ్ కుమార్ జులాయిగా తిరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ముగ్గురు కలిసి మద్యం సేవిస్తూ గడిపేవారని తెలిసింది. ఈ క్రమంలో ఓసారి తాగిన మైకంలో జరిగిన చిన్నపాటి గొడవలో గౌతమ్, ప్రేమ్ కుమార్ కలిసి హరిపై దాడికి పాల్పడ్డారు. గమనించిన హరి బంధువులు, గ్రామస్తులు గౌతమ్, ప్రేమ్ కుమార్‌లను గట్టిగా బుద్ధి చెప్పారు. చెన్నై నుంచి వచ్చి మా గ్రామానికి చెందిన వ్యక్తిని ఎలా కొడతారంటూ తిట్టి పంపించారు. మా గ్రామంలో నన్ను మీరేం చేయలేరంటూ మృతుడు హరి వారికి సవాల్ విసిరాడు. దీంతో అహం దెబ్బతిన్న గౌతమ్, ప్రేమ్ కుమార్ ఇద్దరూ హరిని ఎలాగైనా కడతేర్చాలని పథకం పన్నారు. స్నేహంగా ఉన్నట్టు నటిస్తూ రోజు హరికి తాగించేవారు. గత నెల 30న హరి భార్య దేవసేన ఊరె ళ్లడంతో ఇదే సరైన సమయం అని భావించిన గౌతమ్, ప్రేమ్ కుమార్ హరిని తమ ఇంటికి తీసుకెళ్ళి ఫుల్లుగా మద్యం తాగించారు. అప్పటికే తమ ఇంటిలో హత్య కోసం చెన్నై నుండి పిలిపించుకున్న మరో ఇద్దరు స్నేహితుల సహకారంతో గౌతమ్, ప్రేమ్ కుమార్ మద్యం మత్తులో ఉన్న హరిని ఐరన్ రాడ్, బండరాయితో మోది హత్య చేశారు. హరి మృతి చెందిన అనంతరం హత్యస్థలంలోనూ, హత్యకు ఉపయోగించిన బండరాయిని, మృతుడి పై ఉన్న రక్తపు మరకలను నీటితో శుభ్రంగా కడిగి, సమీపంలోని పాడుపడిన ఇంట్లో మృతదేహాన్ని పడేసి వెళ్లిపోయారు. హత్యకు ఉపయోగించిన ఐరన్ రాడ్‌ను, నిందితుల దుస్తులను కాల్చి ఉబ్బలమడుగు సమీపంలోని నీటి కాలువలో పడేసి వెళ్లిపోయారు. మృతుడి భార్య దేవసేన ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు ఉబ్బలమడుగు క్రాస్ వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న వీరిని అదుపులో తీసుకుని తమదైన శైలిలో విచారణ చేయడంతో హత్యను తామే చేసినట్లు నేరం ఒప్పుకున్నట్లు సిఐ తెలిపారు. గౌతమ్, ప్రేమ్ కుమార్ లతోపాటు చెన్నై థౌసండ్ లైట్ ప్రాంతానికి చెందిన జాన్ పాల్ అలియాస్ జాన్(26), తమిళనాడు రాష్ట్రం లౌడేల్ కు చెందిన పెలిస్టియన్ అలియాస్ బెంజిన్(29)ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు. వీరి నుంచి హత్యకు ఉపయోగించిన ఐరన్ రాడ్, బండరాయిని స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

**NAIDUPET MUNICIPALITY**

**(Paper Publication)**

1ST Call Tender Notice Roc. No. 69/ NPT-NP/15FC/2025/AE, Dated: 09.12.2025

Commissioner, Naidupeta Municipality has invited tenders for 2 - (Two) Works vide Tender Notice Roc. No. 69/ NPT-NP/15FC/2025/AE, Dated: 09.12.2025

| | |
|---|---|
| **Bid Document Downloading Start Date** | **: 09.12.2025 From 2.00 PM** |
| **Bid Document Downloading End Date** | **:24.12.2025 Upto 5.00 PM** |
| **Last Date & Time for Receipt of Bids** | **: 24.12.2025 Upto 5.00 PM** |
| **Technical bid opening date and time** | **:24.12.2025 After 5.30 PM** |

Further details can be seen at `e` Procurement Market place and Office Notice Board @ http:// tender. eprocurement. gov.in

**Phone No. 08623-248005**

**Sd/ Sk. Fazululla** B.A

Municipal Commissioner, Naidupeta Municipality.